క్లుప్తంగా

పొరపాట్లుకు ఆస్కారం లేకుండా రీసర్వే



గుమ్మాళ్లపాడులో సర్వే రాళ్ల కొలతను పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం

రావికమతం: రీసర్వేలో ఒకరోజు ఆలస్యమైనా పర్వాలేదని, పొరపాట్లుకు ఆస్కారం ఉండకూడదని నర్సీపట్నం ఆర్డీవో జయరాం సూచించారు. రీసర్వే పక్కాగా పూర్తయిన తర్వాతే అప్‌లోడ్ చేయాలని మరొక్కసారి పరిశీలించుకోవాలని తహసీల్దార్ మహేశ్వరరావుకు సూచించారు. గుమ్మాళ్లపాడులో చేపట్టిన రీసర్వేలో తప్పులు దొర్లాయని కొంత మంది రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మరలా సర్వే చేసి ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించారు. ప్రభుత్వ భూములకు హద్దులను నిర్ణయించి రాళ్లను పాతారు. వీటిని ఆర్డీవో శుక్రవారం పరిశీలించారు. సర్పంచ్ బంటు సన్యాసినాయుడు, సర్పంచ్ ఎంపీటీసీ భర్త బంటు శ్రీను, సర్వేయర్ సత్యనారాయణ, ఆర్ఐ సతీష్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఆర్అండ్‌బీ ఈఎస్‌సీ గోపాలరెడ్డి

రోలుగుంట: మండలంలో నిండుగొండ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, రోడ్లు, భవనాల శాఖ ఈఎస్‌సీ గోపాలరెడ్డి శుక్రవారం పరిశీలించారు. నిండుగొండ జంక్షన్ నుంచి రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని ధర్మశ్రీ ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే నిండుగొండ నుంచి రోలుగుంట వరకు రవాణా కష్టాలు తొలగుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ సుధాకర్, ఈఈ రమేష్, డీఈ ప్రభ, కాంట్రాక్టర్ ధర్మతేజ పాల్గొన్నారు.

పార్థసారథికి పుష్పాంజలిసేవ

- ముగిసిన సీతారాముల కల్యాణోత్సవాలు

మాడుగుల: స్థానిక పాండవులు కొండపై వెలసిన పార్థసారథి స్వామి ఆలయంలో గత నెల 30వ తేదీ నుంచి ప్రారంభమైన సీతారాముల కల్యాణోత్సవాలు శుక్రవారం నిర్వహించిన పుష్పాంజలి సేవతో ముగిశాయి. ఈ సందర్భంగా కొండపై స్వామివారిని వివిధ రకాల పుష్పాలుతో ప్రత్యేకంగా అలంకరించారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథాచార్యులు, వాసు పుష్పాంజలి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కనులారా చూడటానికి పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో భీమలింగేశ్వర కల్యాణోత్సవాలు

మాడుగుల రూరల్: జాలంపల్లి పంచాయతీ శివారు పెద్దేరు జలాశయం వద్ద పిట్టగెడ్డ గ్రామంలోని భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 9, 10 తేదీల్లో కళ్యాణోత్సవాల నిర్వహణకు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకుడు బుద్ద రామ వరప్రసాదు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9న ఆలయ శిఖర ప్రతిష్ట, కుబేరుడు, నవగ్రహాలు ప్రతిష్ట, పద్మిణి ఉషాసమేత సూర్యనారాయణ కల్యాణం, 10న మాణిక్యాంబ సమేత భీమలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

10న సర్వసభ్య సమావేశం

నాతవరం: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10న నిర్వహించనున్నామని ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగే సమావేశంలో మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చిస్తామన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ, వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులంతా విధిగా హాజరు కావాలన్నారు.

ప్రభుత్వ ప్రగతిని వివరించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- అట్టహాసంగా 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం
- సంక్షేమ పథకాలతో ప్రజల్లో చైతన్యవంతం



నర్సీపట్నం: కరపత్రాలు విడుదల చేస్తున్న చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, నాయకులు



మాడుగులలో పోస్టరు ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ శ్రీనివాసరావు, సర్పంచ్ కళావతి, తదితరులు



నర్సీపట్నం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ పాలనకు, గత టీడీపీ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు చెప్పడమే జగనన్నే మా భవిష్యత్తు.. కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. కార్యక్రమం ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వివరించిన తర్వాత పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రతి ఇంట్లోనూ ఐదు ప్రశ్నలకు వారు చెప్పిన సమాధానాలను ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేస్తారన్నారు. తర్వాత ఫోన్ నంబరు 8296082960కు మిస్డ్ కాల్ ఇస్తే సీఎం జగన్ సందేశం ఐవీఆర్ఎస్ ద్వారా వస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సీఎంతో మాట్లాడే అవకాశం లభిస్తుందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు సూచించామన్నారు. నియోజకవర్గంలోని 78 గ్రామ సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్తు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వంలో ప్రతి ఇంటిలో ఎంత లబ్ధి చేకూరిందనేది క్షుణ్ణంగా వివరిస్తామన్నారు. ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి చెందితే మరోమారు ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ చేయని ప్రతిష్టాత్మక కార్యక్రమం సీఎం చేపట్టారన్నారు. జగనన్నే మా నమ్మకం అనే నినాదం ప్రజల నుంచి వచ్చిందేనన్నారు. నియోజకవర్గంలో 234 మంది సచివాలయ కన్వీనర్లు, 4 వేల మంది గృహసారథులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని వివరించారు.

ప్రభుత్వానికి అండగా నిలవాలి: మున్సిపల్ చైర్‌పర్సన్

నర్సీపట్నం: మేలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి కోరారు. మున్సిపాలిటీ 3వ వార్డులో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలో సుపరిపాలన అందిస్తుందన్నారు. వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, వార్డు కౌన్సిలర్ చెక్కా బాలమ్మ, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, వార్డు సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, నాయకులు మామిడి శ్రీను, మర్రా నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాతవరం: సరుగుడు, నాతవరం గ్రామ సచివాలయాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అందించే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు పైల పోతురాజు, గృహసారథులు మండల కన్వీనర్ అడిగర్ల నాయుడు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కాపారపు వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టరు బండి గంగరాజు, పీసా కార్యదర్శి బత్తుల కృష్ణ పాల్గొన్నారు,

- జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని మనమంతా అంకిత భావంతో నిర్వర్తించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స కోరారు. శుక్రవారం నాతవరంలో పార్టీ శ్రేణులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు పోస్టరు విడుదల చేశారు. సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ కరక రేణుక, నాతవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, వర్తక సంఘం అధ్యక్షుడు తూతిక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రావికమతం: మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శుక్రవారం మండలంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం అందించిన వివిధ పథకాలు, వాటి ద్వారా ఒక్కో ఇంటికి ఎంతెంత అందిందీ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు క్షుణ్ణంగా వివరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఏమైనా అందాయా అని అడిగి సమాధానాలు రాబట్టారు.

బుచ్చెయ్యపేట: ఆర్.భీమవరంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, ఎంపీపీ భర్త దాకవరపు నాగేశ్వరరావు ప్రారంభించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు బల్లిన అమ్మునాయుడు, మండల ఉపాధ్యక్షుడు శానాపతి నాయుడు, నాయకులు ప్రజలకు వివరించి కరపత్రాలను అందించారు. సచివాలయ కన్వీనర్లు గొల్లవిల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రొంగలి చిన్నంనాయుడు, గృహసారథులు పతివాడ అర్జున, పల్లి సన్నిబాబు, వై సురేష్, రమణాజీ, అప్పలరాజు, సోషల్ మీడియా శ్రీను పాల్గొన్నారు.

మాడుగుల: మండల సచివాలయ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం పోస్టరు ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ కన్వీనర్, వలంటీర్లు, గృహ సారథులతో సమావేశం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనువాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా బేగం, వార్డు సభ్యులు వేమన గణేష్, ఎస్. సత్తిబాబు, వి.లీలావతి, శీలామంతులు జ్యోతి, పార్టీ నాయకులు కె. భాస్కర్, వై. అప్పారావు, కొండలరావు పాల్గొన్నారు.

కె.కోటపాడు: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని కె.కోటపాడులో జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ, శ్రీకాంత్ శ్రీను, దోకల అప్పలనాయుడు ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనమోహన్‌రెడ్డినే గెలిపించాలని కోరారు. దాలివలసలో సర్పంచ్ భూమిరెడ్డి దేముళ్లు, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు, గొండుపాలెంలో సర్పంచ్ బండారు కనక మల్లీశ్వరి, చౌడువాడలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్ నిర్వహించారు.

మాకవరపాలెం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం తామరంలో వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేత గొంతిన హరిబాబుతో కలిసి గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అతికించారు. మండలంలోని మిగిలిన గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

నర్సీపట్నం: మండలంలో వేములపూడి, యరకన్నపాలెం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, సచివాలయ మండల కన్వీనర్ శానాపతి వెంకటరత్నం, ఎంపీటీసీ బోళెం వెంకటేష్, సర్పంచ్ నారాయణమ్మ, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పార్టీ నాయకులు గుడివాడ లోవరాజు పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధి 23 పంచాయతీల్లో శుక్రవారం ఉదయం నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా జేబీపురంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి, అప్పలరాజుపురంలో ఎంపీపీ కురచా జయమ్మనారాయణమూర్తి, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, తురువోలులో జెడ్పీటీసీ లాలం శారదా జానకీరాం, జైతవరంలో మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, చీడికాడలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు తదితరులు ఈ కార్యక్రమం నిర్వహించారు.



రావికమతం: చినపాచిలలో పథకాల గురించి వివరిస్తున్న గృహసారథి, నాయకులు



కె.కోటపాడులో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న జెడ్పీటీసీ అనురాధ, ఉప సర్పంచ్ రెడ్డి అరుణ



యరకన్నపాలెంలో ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



చీడికాడ: జేబీపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాజుబాబు



నాతవరం: పోస్టర్ విడుదల చేస్తున్న జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, సర్పంచ్, ఎంపీటీసీ



నాతవరం: సరుగుడు సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



మాకవరపాలెం: తామరంలో ఇంటికి వెళ్లి వివరిస్తున్న వైస్ ఎంపీపీ, నాయకులు



బుచ్చెయ్యపేట: ఆర్.భీమవరంలో మహిళలకు వివరిస్తున్న నాయకులు

త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

- కాశీపురం చర్చిలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు ప్రత్యేక ప్రార్థనలు



శిలువ భుజాన మోస్తూ శాంతి ర్యాలీ ప్రదర్శన



కొండలఅగ్రహారం చర్చి ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



కాశీపురంలో ప్రత్యేక ప్రార్థన చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: సమస్త మానవాళి పాప పరిహారం కోసం జీసెస్ చేసిన త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కాశీపురం సీయోను ప్రార్థన మందిరంలో నిస్సీ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ గొర్లె టైటస్, గ్రేస్ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకుటి అప్పారావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ పాల్గొన్నారు.

చోడవరం: గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో క్రైస్తవులంతా శుక్రవారం జరుపుకున్నారు. ఏసుక్రీస్తు మరణానికి సంబంధించిన ఘట్టాలను తెలియజేస్తూ వేషధారణలతో భారీ ప్రదర్శన చేశారు. గాంధీ గ్రామం ఆర్సీఎం చర్చి నుంచి ప్రారంభమైన ప్రదర్శన పట్టణ పురవీధులు, మెయిన్‌రోడ్డు మీదుగా నిర్వహించారు. చోడవరం, గోవాడ, వెంకన్నపాలెం, గాంధీ గ్రామం, గౌరీపట్నం, దామునాపల్లి, గవరవరం, లక్కవరం గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కూటములు నిర్వహించారు.

మాడుగుల రూరల్: కె.జె.పురం హౌసింగ్ కాలనీలోని చర్చిలో పాస్టర్ జోసఫ్ దేవా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుడబండి రాజు, మాటూరి అప్పారావు, కచ్చా మోదినాయుడు పాల్గొన్నారు. ముకుందపురం, తాటిపర్తి, గాదిరాయి, కాశీపురం, తదితర గ్రామాల చర్చిల్లో గుడ్ ఫ్రైడే నిర్వహించారు.

మాకవరపాలెం: మానవుల రక్షణ కోసమే యేసుక్రీస్తు మరణించినట్టు కొండలఅగ్రహారం ఇమ్మానుయేలు సంస్థ డైరెక్టర్ బిషప్ కె.జీవన్‌రాయ్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మాకవరపాలెం, రాచపల్లి, తామరం, కొండలఅగ్రహారం, తదితర గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు టి.వి.రత్నం, విక్టర్‌పాల్, కిరణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

నాతవరం: సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, నాతవరంలో జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ రాణి, ఎంపీటీసీ రేణుక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వీటితోపాటు పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే నిర్వహించారు.

రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- తిమ్మనపాలెంలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ




తిమ్మనపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలబడిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిమ్మనపాలెంలో శుక్రవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వం నుంచి తాము పొందుతున్న పథకాలు, ఆర్థిక భరోసాపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటికి ఏదో ఒక లబ్ధిని ప్రభుత్వం అందించిందని రైతులు, మహిళలు చెప్పారు. రైతులు, కులవృత్తులను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతుల భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయికే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెచ్చారన్నారు. సీసీరోడ్లు, పలుచోట్ల కాలువలు నిర్మించాలని సర్పంచ్ గొర్లె రాము, వైఎస్సార్‌సీపీ నాయకుడు గొర్లె శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షుడు గేదెల త్రినాథరావు, బోళెం శ్రీను, స్కూల్ కమిటీ చైర్మన్ బోళెం గోవింద కోరారు. దీనిపై ధర్మశ్రీ స్పందించి రూ. 15 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దన్నిన వెంకట్రావు, బొడ్డేడ సూర్యనారాయణ, ఎంపీడీవో చైతన్య, పంచాయతీరాజ్ డీఈఈ ప్రసాద్, హౌసింగ్ డీఈ శ్రీనివాసరావు, ఏఈ రమణమూర్తి, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రతినిధి పల్లా నర్సింగరావు పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలందించాలి

- కె.కోటపాడు సీహెచ్‌సీని పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ



వలంటీరును పరామర్శిస్తున్న జెడ్పీటీసీ అనురాధ

కె.కోటపాడు: స్థానిక సీహెచ్‌సీని జెడ్పీటీసీ ఈర్లె అనురాధ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం వార్డుల్లో రోగులతోపాటు బాలింతల వార్డుల్లో ప్రసవాలు పొందిన తల్లులను వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని సమయాల్లోనూ సకాలంలో వైద్యం అందించాలన్నారు.

గ్రామ వలంటీరుకు పరామర్శ

గోడ కూలిన ఘటనలో గాయపడిన మర్రివలస గ్రామ వలంటీర్ విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడిని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ అనురాధ పరామర్శించారు. అక్కడ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వలంటీరుకు నగదు సాయం చేశారు.

వ్యాయామం, పౌష్టికాహారంతో ఆరోగ్యం



వైద్య సిబ్బందితో కలిసి ఎంపీహెచ్‌ఈవో రాజశేఖర్ ప్లకార్డు ప్రదర్శన



ప్లకార్డు ప్రదర్శిస్తున్న నాతవరం వైద్య సిబ్బంది

కె.కోటపాడు: ప్రజలు మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడం వల్ల ఉత్సాహంగా ఉంటారని చౌడువాడ పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈవో కె.వి.రాజశేఖర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ఆయన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ వంటి మహమ్మారి బారిన పడి మరణాలు సంభవించకుండా ముందస్తు వ్యాధి నిర్ధారిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్టాఫ్ నర్సు విద్యాభారతి, హైమ, విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాతవరం: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నాతవరం, గునుపూడి పీహెచ్‌సీల వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న రోగాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం పేదలకు ఒక వరం లాంటిదన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయడంతోపాటు పోషకాహారం తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో జయరాం సందర్శన

రోలుగుంట: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని నర్సీపట్నం ఆర్డీవో జయరాం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా భూ రీసర్వేపై విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను తహసీల్దార్ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. రీసర్వే విధుల్లో సిబ్బంది అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా కచ్చితత్వంతో కూడిన సర్వే చేయాలని సూచించారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

అనకాపల్లిటౌన్ : మండలంలోని కోడూరు ధాత్రి ఆయుర్వేదిక్ పరిశోధనా సంస్థలో సూక్ష్మ వ్యాయామం, క్లిష్టమైన ఆసనాలపై శిక్షణ శుక్రవారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఆరోగ్యధాత్రి చీఫ్ ఫిజీషియన్ సుందరరాజ్ పెరుమాళ్ ఆధ్వర్యంలో పలు ఆసనాలు వేయించారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

నిత్యం నడకతో ఆరోగ్యం



మాట్లాడుతున్న వైద్యుడు నాయుడు

అనకాపల్లిటౌన్ : నిత్యం నడక వల్ల శరీరంలో రక్త ప్రసరణ పెరిగి, నాడీ వ్యవస్థ మెరుగుపడి ఆరోగ్యంగా జీవించవచ్చని వైద్యుడు డి.డి.నాయుడు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ బెల్లం మార్కెట్‌యార్డ్ వాకర్స్, అనకాపల్లి వాకర్స్ క్లబ్, ఎన్టీఆర్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బెల్లంమార్కెట్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం నడకతో గుండె సమస్యలు, పక్షవాతం, సుగర్, కీళ్ల నొప్పులు, అధిక బరువు సమస్య నుంచి విముక్తి పొందవచ్చన్నారు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ పెరగడానికి నడక ఎంతో దోహదపడుతుందన్నారు. వాకర్స్ యల్లపు శివ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘటాలు పండగకు ఆహ్వానం

మాడుగుల: స్థానిక మోదకొండమ్మ కాలనీకి చెందిన కాలనీ సంఘ సభ్యులు శుక్రవారం తారువ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి ఈ నెల 11న నిర్వహించే మోదకొండమ్మ ప్రతి రూపమైన భారీ ఘటాలు పండగకు హాజరు కావాలని కోరారు.